# పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

- మంచిర్యాల నడిపెల్లి దివాకర్‌రావు.
- నెల్కివెంకటాపూర్, కొర్విచెల్మ, రెబ్బెన్‌పెల్లిలో పల్లె దవాఖానాలు ప్రారంభం



నెల్కివెంకటాపూర్‌లో ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, నాయకులు

దండేపల్లి, అక్టోబర్ 8: పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్, కొర్విచెల్మ, రెబ్బెన్‌పెల్లి గ్రామాల్లో ఆదివారం టీడబ్ల్యూఈడీ నిధులతో నిర్మించిన పల్లె దవాఖానాల(ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు–సబ్ సెంటర్లు)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ సర్కారు చేపట్టిన సంస్కరణల ఫలితంగా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అదించడమే లక్ష్యంగా ప్రభుత్వం సర్కారు దవాఖానలను ఆధునీకరించిందన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలను పెంచడంతో పాటు నార్మల్ డెలివరీలను ప్రోత్సహిస్తున్నదని, మాతా, శిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకం అమలు చేస్తున్నదన్నారు. గ్రామస్తులు ఆరోగ్య ఉపకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య ఉపకేంద్రంలో ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉండి ప్రభుత్వ మందులను ఉచితంగా అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, సర్పంచ్‌లు కందుల కల్యాణి, భీము, ఉపసర్పంచ్ ముద్దసాని తిరుపతి, ఎంపీటీసీ వనపర్తి మాలిక, ముత్తె రాజన్న, బీఆర్‌ఎస్ నాయకులు గోళ్ల రాజమల్లు, రేని శ్రీనివాస్, నలిమెల మహేశ్, పత్తిపాక సంతోష్, కందుల అశోక్, గొట్ల భూమన్న, దొరిశెట్టి సుధాకర్, మ్యాక తిరుపతి, బత్తిని సతీశ్, జిడ్డి సురేశ్, దొరిశెట్టి కిరణ్, కాంద్రపు సత్తయ్య, దూట సాయి, మహేందర్, కృష్ణ, సుధీర్, చందు, తిరుపతి తదితరులు ఉన్నారు.

# తెలంగాణకు మణిహారం కవ్వాల్ ఫారెస్ట్

- ఎఫ్‌డీవో సిరిపురం మాధవరావు



జన్నారంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీవో మాధవరావు

జన్నారం, అక్టోబర్ 8 :కవ్వాల్ టైగర్ రిజర్వుడు తెలంగాణకు మణిహారంగా నిలుస్తున్నదని ఎఫ్‌డీవో సిరిపురం మాధవరావు పేర్కొన్నారు. ఆదివారం వన్యప్రాణుల వారోత్సవాల ముగింపు సందర్భంగా డివిజన్ కార్యాలయం నుంచి ప్రధాన రోడ్డు మీదుగా గోండుగూడ గేట్ నంబర్ వన్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణతో పాటుగా పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా డివిజన్‌లో టేకు చెట్ల వనాలు అధికంగా ఉన్నాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంతకు ముందు వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థుల చేతన ఉపన్యాసం చేయించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం, తాళ్లపేట రేంజ్ ఆఫీసర్లు హఫీసొద్దీన్, పూడూరి పోచమల్లు, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహ్మద్ రియాజొద్దీన్, భోజనాయక్, అనిల్, హరిత రిసార్ట్ మేనేజర్ వీరేందర్‌రెడ్డి, డీఆర్వోలు, సెక్షన్, బీట్ అఫీసర్లు, ఎఫ్‌సీఆర్‌ఐ ములుగు కళాశాల, పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన కొర్వి చెల్మ నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

దండేపల్లి, అక్టోబర్ 8: దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముత్తె కమలాకర్, ఆకుల సత్యావతి, మోటపల్కుల సత్తయ్య ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, సర్పంచ్, ఉపసర్పంచ్ భీము, ముద్దసాని తిరుపతి, తదితరులున్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లి, అక్టోబర్ 8:ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మేకల గోపాల్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 9న సాయంత్రం నాలుగు గంటల లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కామర్స్ (టాక్సేషన్ ) పోస్టు ఖాళీగా ఉందని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లో నెట్/స్లెట్/సెట్/పీహెచ్‌డీ అర్హత గలవారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీజీలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులై డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం ఉండాలని వివరించారు. అభ్యర్థులకు ఈ నెల 10న ఉదయం 10 గంటలకు కళాశాలలో డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లి, అక్టోబర్ 8: బెల్లంపల్లి, నెన్నెల, భీమిని, వేమనపల్లి గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డీఈ బీ రాజన్న తెలిపారు. బెల్లంపల్లి మండల 33 కేవీ శివాలయం, 33 కేవీ కన్నెపల్లి ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్‌లో బోర్‌వెల్ పైపులైన్ పనులు ప్రారంభం



బోర్‌వెల్ పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ నాగరాణి

దండేపల్లి, అక్టోబర్ 8 : మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్‌లో రూ.5లక్షల జిల్లా పరిషత్ నిధులతో బోర్‌వెల్ పైపులైన్ పనులను ఆదివారం జడ్పీటీసీ గడ్డం నాగరాణి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా చర్యల తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, బొడ్డు కమలాకర్, ప్రిన్సిపాల్ అనీలా, నాయకులు రమేశ్, శివలాల్, శరత్, ప్రభాకర్, తిరుపతి, శ్రీనివాస్, నరేశ్, మహేశ్, అజయ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పథకాలపై ఇంటింటా ప్రచారం



కవ్వాల్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జన్నారం, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆదివారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో బీఆర్‌ఎస్ మండల కోఆప్షన్ సభ్యుడు, ఫజల్‌ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పాటుగా దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా కలిరాం, దినేశ్‌నాయక్, రాజలింగు, ముత్తన్న పాల్గొన్నారు

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించి యువకులకు సన్మానం



ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన ఎస్‌ఐ ప్రసాద్, సంఘం నాయకులు

దండేపల్లి, అక్టోబర్5: ఇటీవల పోలీస్ కానిస్టేబుల్, ఆర్మీ ఉద్యోగాలు పొందిన యువకులు మడిపెల్లి వెంకటేశ్, ఆయిల్ల అనిల్, కట్కూరి లక్ష్మణ్, కొదురుపాక రాహూల్‌ను దండేపల్లి మండల రజక సంఘం అధ్యక్షుడు పుట్టపాక తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ప్రసాద్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కట్కూరి రాజన్న, మండల అధ్యక్షుడు పుట్టపాక తిరుపతి, ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, బొడ్డు కమలాకర్, నాయకులు గడ్డం త్రిమూర్తి, వెంగళరావు, బూసిరాజు రాజన్న, తిరుపతి, భూమన్న, పోషం, సత్యం భూమేశ్, వెంకటేశ్, గణేశ్, రాజేందర్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

దండేపల్లి, అక్టోబర్8: 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు అపరాధ రుసుముతో ఈ నెల 13లోగా దరఖాస్తు చేసుకోవాలని దండేపల్లి ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ సమన్వయకర్త బీసగోని శంకర్‌గౌడ్, సహాయ సమన్వయకర్త సంగర్స్ రాజేశ్వర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి గాను ఇదే చివరి అవకాశమని, ప్రవేశ రుసుమును మీసేవా, ఆన్‌లైన్ కేంద్రాల్లో చెల్లించాలని అన్నారు. అభ్యాసకులు నిజ ధ్రువీకరణ పత్రాలతో దండేపల్లి ఉన్నత పాఠశాలలో సంప్రదించాలన్నారు. వివరాలకు సెల నం. 8309769067లో సంప్రదించాలని సూచించారు.

**అడ్మిషన్లకు 13 వరకు పొడిగింపు**

బెల్లంపల్లి, అక్టోబర్ 8: ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్‌లో అడ్మిషన్ పొందుటకు ఈ నెల 13 వరకు గడువు తేదీని పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్ అంజయ్య తెలిపారు. ఇదే చివరి అవకాశమని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా బాలగోపాల్ వర్ధంతి



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాసిపేట, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో ఆదివారం మానవ హక్కుల సంఘం మాజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బాలాగోపాల్ వర్ధంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీమన్నారాయణ, పల్లె మల్లయ్య, సిలోజ్ మురళి, దాసరి రాజయ్య, కొమ్ముల బాపు, గోనెల శ్రీనివాస్, బోగె పోశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అమ్మ ఒడి అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

బెల్లంపల్లి, అక్టోబర్ 8: అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అన్నదానం చేశారు. దాత తనుగుల కాంత్రి కుమార్, సమలత, స్పందన, శ్రావణ్‌కుమార్ సహకారంతో భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి బ్రాంచ్ మేనేజర్ హనుమాండ్ల మధుకర్, సభ్యులు సువర్ణ, అమూల్య, సురేశ్, యూసుఫ్, పాషా, పోషం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.